రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

రిపబ్లిక్ డే వేడుకలను నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రాజకీయ పార్టీల ఆఫీసులు, వివిధ సంస్థల ఆవరణలో జాతీయ జెండాలను ఎగురవేశారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


జిల్లా పరిషత్‌లో జెండాకు వందనం చేస్తున్న జెడ్పీ చైర్మన్, సీఈఓ, సిబ్బంది


జిల్లా కోర్టులో జెండాకు వందనం చేస్తున్న జిల్లా జడ్జి నాగరాజు


నీలగిరి మున్సిపల్ కార్యాలయంలో ..


నల్లగొండ: జాతీయ జెండా ఎగురవేస్తున్న గుమ్ముల మోహన్ రెడ్డి


నార్కట్‌పల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో..


నల్లగొండ: ఐఎంఎస్ సాంస్కృతి స్కూల్‌లో..


కనగల్: ఎంపీడీఓ కార్యాలయంలో..


నల్లగొండ రూరల్: జిల్లా జైలులో..


విపస్య స్కూల్‌లో ప్రశంసా పత్రాలతో చిన్నారులు


జిల్లా కేంద్రంలోని పెన్షనర్ భవన్‌లో ..


కట్టంగూర్: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


కేతేపల్లి : తహసీల్దార్ కార్యాలయం వద్ద..


తిప్పర్తి సెంటర్‌లో..


గట్టుప్పల్‌లో..



మునుగోడు : జెండా ఎగురవేస్తున్న కుంభం శ్రీనివాస్‌రెడ్డి


నల్లగొండలోని సాక్షి యూనిట్ కార్యాలయంలో..


జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో కార్యాలయంలో ..


జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు శ్రీనివాస్


మర్రిగూడ: జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి


ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం వద్ద వేడుకల్లో పాల్గొన్న మీనయ్య, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి


జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు


పానగల్‌లో జెండాకు వందనం చేస్తున్న ఆలకుంట్ల మోహన్‌బాబు


చిట్యాల: జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి


శాలిగౌరారం : తహసీల్దార్ కార్యాలయం వద్ద..

క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ : జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం, ప్రిన్సిపాల్స్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఐఈఓ దస్రు నాయక్, గోనారెడ్డి, మందడి నర్సిరెడ్డి, గట్టుపల్లి అశోక్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు హేమ్లా నాయక్, ప్రధాన కార్యదర్శి శిల్పా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ రాజు, మహిళా కార్యదర్శి ధనమ్మ, స్టేట్ కౌన్సిలర్లు లింగారెడ్డి ,రామకృష్ణ, ప్రిన్సిపాళ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు భాను నాయక్, ప్రధాన కార్యదర్శి ధనరాజ్, రాష్ట్ర కార్యదర్శి నరేంద్ర కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె. శేఖర్‌రెడ్డి, ఎస్.నాగిరెడ్డి, సీహెచ్.నర్సింహ, వెంకట్‌రెడ్డి, మంజులత, ఆర్.జ్యోతి, పి. నర్సింహ, సుధాకర్ రెడ్డి, కె.యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

సామగ్రి అందజేత

చండూరు(గట్టుప్పల్): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తేరేట్‌పల్లి ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ.40,000 విలువ చేసే స్పోర్ట్స్ సామగ్రి, హ్యాండ్ మైక్ సెట్, డ్రమ్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పగిళ్ళ రమేష్, పగిళ్ళ కోటి, చలమల్ల వెంకట్‌రమణారెడ్డి, అక్కినపల్లి వీరయ్య, బండారి ఆంజనేయులు, గిరి శంకర్ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా యాదయ్య

చిట్యాల: టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని చిట్యాలలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొప్పని యాదయ్య, ప్రధానకార్యదర్శిగా ఏశమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులుగా రంగా రామలింగయ్య, వీసం స్వరూపరాణి, కోశాధికారిగా కుర్రె శ్రీనివాసులు, మహాసభల ప్రతినిధులుగా దాసరి శ్రీరాములు, ఎస్.శ్రీధర్, అష్రఫ్ ఆలీలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పగిడిపాటి నర్సింహ, పరిశీలకులుగా నర్రా శేఖర్‌రెడ్డి వ్యవహరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

శాలిగౌరారం: మండలంలోని తిరుమలరాయునిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల మంగమ్మగూడెంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పడాల పిచ్చమ్మ కుటుంబాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం రాత్రి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, పెరుమాండ్ల నరేశ్, పడాల రమేశ్, వడ్లకొండ రవి పాల్గొన్నారు.

శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన అల్లి దుర్గయ్య, మాతంగి వెంకటయ్య కుటుంబాలను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, మామిడి సర్వయ్య, గంట శంకర్, చివుట సైదులు, అక్కెనపల్లి శ్రీను, రమేశ్, రవి ఉన్నారు.

సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం

మర్రిగూడ: మండలంలోని ఖుదాబక్షపల్లి గ్రామ పంచాయతీల పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం సర్పంచ్ ఆంబోతు సుధాకర్‌నాయక్‌ను, వార్డు సభ్యులను జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మగిరీష్, పంచాయతీ కార్యదర్శి పార్వతి, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ


ప్రశంసా పత్రం అందుకుంటున్న చిన్నారి

నల్లగొండ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో మౌంట్ లిటరీ పాఠశాలకు చెందిన జిన్న చైత్రారెడ్డి మొదటి బహుమతి సాధించింది. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో చైత్రారెడ్డికి కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందాన దీప్తి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

పాఠశాలకు వితరణ

మర్రిగూడ: శివన్నగూడ హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ మాజీ వార్డు మెంబర్ ఊరిపక్క యాదయ్య జ్ఞాపకార్థం కళావేదికపై మాట్లాడేందుకు పోడియంను ఆయన కుమారులు ఊరిపక్క మహేందర్, నరేష్‌కుమార్ బహూకరించారు. సామాజిక కార్యకర్త రాపోలు యాదగిరి, సర్పంచ్ సబిత యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ దాసరి మమత గోపాల్, ఉప సర్పంచ్ మమతనర్సింహ, హెచ్‌ఎం పోలె లింగయ్య, ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ వంగాల రవీందర్‌రెడ్డి, ఆనందరావు, ఆకారపు శ్రీను, లింగయ్య, మహేష్ పాల్గొన్నారు.

విఠలాచార్యకు పద్మశ్రీ రావడంపై హర్షం

చిట్యాల: కూరెళ్ళ విఠలాచార్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై చిట్యాలలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు. స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు చొల్లేటి ఓంప్రకాష్‌చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, చొల్లేటి అంజయ్య, కటకం హరి, దామోదరచారి, నర్సింహాచారి, ఉమాశంకర్, శ్రీకాంత్ చారి, లక్ష్మయ్యచారి, జగన్‌మోహన్‌చారి, అరవింద్ చారి, వెంకటాచారి పాల్గొన్నారు.

పద్మశ్రీ రావడంపై హర్షం

కేంద్ర ప్రభుత్వం కూరెళ్ళ విఠలాచార్యను పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడంపై సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇంటినే గ్రంథాలయంగా మార్చి ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన కవి విఠలాచార్య అన్ని రకాల అవార్డులకు అర్హుడని అన్నారు.

విఠలాచార్యకు రచయితల సంఘం అభినందనలు

రామగిరి(నల్లగొండ): ప్రముఖ సాహితీవేత్త కూరెళ్ల విఠలాచార్యకు భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం పట్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు మేరెడ్డి యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, అలుగుబెల్లి రామచంద్రారెడ్డి, కొలనుపాక మురళీధర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో అభినందలు తెలిపారు. సాహిత్య రంగానికి అపారమైన సేవలు అందించిన కూరెళ్ల విఠలాచార్యకు పద్మశ్రీ పురస్కారం రావడం హర్షణీయమన్నారు.

పోలీస్‌క్వార్టర్స్‌లో ట్రాక్టర్ బ్యాటరీ చోరీ !

కనగల్ : గుర్తుతెలియని వ్యక్తులు పోలీస్‌క్వార్టర్స్‌లో ఉన్న ట్రాక్టర్ బ్యాటరీని చోరీ చేశారు. కనగల్ మండలం బుడుమర్లపల్లి గ్రామానికి చెందిన కారింగు నర్సింహ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నాడని వారం రోజుల క్రితం అతని ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచారు. అతడిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను పోలీస్‌క్వార్టర్స్‌లో ఉంచారు. నర్సింహ గురువారం మైనింగ్ కార్యాలయం నుంచి రిలీజ్ అర్డర్ తీసుకుని ట్రాక్టర్‌ను తీసుకెళ్లేందుకు వచ్చాడు. ట్రాక్టర్‌ను తీసే క్రమంలో బ్యాటరీ కనిపించకపోవడంతో నర్సింహ పోలీసులను ఆశ్రయించాడు. తమకు పట్టనట్లుగా ఉంటున్నారని బాధితుడు వాపోయాడు. సీసీ ఫుటేజీ ఆధారంగా గుర్తించి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

ఆటో బోల్తా.. ఒకరి దుర్మరణం

నార్కట్‌పల్లి : డివైడర్‌ను ఢీకొని ఆటో బోల్తా పడడంతో ఒకరు దుర్మరణం చెందారు. నార్కట్‌పల్లి శివారులో శుక్రవారం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నార్కట్‌పల్లి మండలం మాండ్ర గ్రామానికి చెందిన దొండ యాదయ్య (76) పని నిమిత్తం గోపాలయపల్లి గ్రామానికి వెళ్లి ఆటోలో స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యాడు. మార్గమధ్యలో నార్కట్‌పల్లి శివారులోని లారీ ఆఫీసు వద్ద ఆటో డివైడర్‌ను ఢీకొని బోల్తా కొట్టింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న యాదయ్యకు తీవ్ర, మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ యాదయ్య మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సిరెడ్డి తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

చిట్యాల: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలంతా ఎండగట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం చిట్యాలలో సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను విస్మరిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, అర్రూరి శ్రీను, శీలా రాజయ్య, మెట్టు నర్సింహ, చింతపల్లి బయ్యన్న, చెర్కు పెద్దులు, మెట్టు పరమేష్, జిట్టా సరోజ, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, గుడిసె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

నకిరేకల్ : ప్రధాని మోదీ అవలంబిస్తున్న కార్పొరేట్, మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నకిరేకల్‌లో వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకురాలు కందాల ప్రమీల పాల్గొని మాట్లాడుతూ వచ్చే నెల 16న జరగబోయే దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌లో ప్రజలందరూ


చిట్యాల: బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, గీత సంఘం జిల్లా కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, లూర్దుమారయ్య, మల్లయ్య, వెంకటయ్య, కృష్ణ, పరమేష్, తాజేశ్వర్, రాములు, వీరయ్య పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

నల్లగొండటౌన్: కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, రైతు, వ్యవసాయ, కార్మిక, అఖిల భారత సంఘాల నాయకులు శుక్రవారం నల్లగొండలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, కుసిరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చండూర్ : గట్టుప్పల్ మండలంలో రూ.11.50 లక్షలతో అభివృద్ధి పనులకు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం శుక్రవారం శంకుస్థాపన చేశారు. తేరట్‌పల్లిలో ఐదు లక్షలతో మంచి నీటిపైప్ లైన్‌కు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో రూ.6.50 లక్షలతో ఏర్పాటుచేసిన బోర్, మోటార్‌ను ప్రారంభించారు. పాఠశాల గేటు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ భాస్కర్, హెచ్‌ఎం యాదయ్య ఉన్నారు.

కలెక్టర్ తేనీటి విందు


తేనీటి విందులో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

నల్లగొండ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ తేనేటి విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డీఎంహెచ్ఓ డా.కొండల్‌రావు తన పాటలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం సీనియర్ సిటిజన్లను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ చందనా దీప్తి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీఓ రవి, చొల్లేటి ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, అధికారులు హాజరయ్యారు.

దోరెపల్లిలో భారత రాజ్యాంగ రథయాత్ర

కనగల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని దోరెపల్లి గ్రామంలో శుక్రవారం దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రథయాత్ర ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ అయితగాని యాదయ్య గౌడ్, శంకర్ మహారాజ్ హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గురించి ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్ సంజీవరెడ్డి, చంద్రారెడ్డి, రామచంద్రు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాలరాజు మహారాజ్, రాంబాబు మహారాజ్, నాగయ్య మహారాజ్, గిరి మహారాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

మర్రిగూడ: మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టి విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల్లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ద్వారా తెలుసుకుని శుక్రవారం పాఠశాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సాగర్ల లింగయ్య, రామకృష్ణ, పిన్నింటి నరేందర్, యువకులు శ్రీరాంగౌడ్, హరీష్, రాజు, కిరణ్‌కుమార్, రాజీవ్, బన్ని పాల్గొన్నారు.

పాత కర్రతో జెండా ఆవిష్కరణ



రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలు చర్చనీయాంశంగా మారాయి. శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకలకు కనీసం జెండా కర్రను అలంకరించకుండా పాత కర్రతో జెండా ఆవిష్కరించారు. జెండా కర్రకు అలంకరణ చేయకపోవడంపై అక్కడి వచ్చిన వారు చర్చించుకుంటున్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

శాలిగౌరారం: పుట్టిన ఊరిని మరిచిపోకుండా సొంత గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రిటైర్డ్ డీఎస్పీ బండారు ధనంజయ్యగౌడ్ అన్నారు. శాలి లింగోటంలో గ్రామానికి చెందిన ఎస్ఆర్ఐ ఆనబత్తుల రాధాకృష్ణమూర్తి తన తల్లిదండ్రులు ఆనబత్తుల వీరయ్య–అనసూయ జ్ఞాపకార్థం రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఆడిటర్ పాక గిరితో కలిసి శుక్రవారం ధనంజయ్యగౌడ్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ పాక మౌనికయాదయ్య, ఎంపీటీసీ పాక రాములు, సింగిల్‌విండో డైరెక్టర్లు వంగూరి కవిత, రస్తాపురం సోమయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు లోడె సత్తయ్య, బండారు వేణు, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

త్రిపురారంలో నిత్య జాతీయ గీతాలాపన


మాట్లాడుతున్న కర్నాటి విజయ్‌కుమార్

త్రిపురారం : దేశంలో జరిగే పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలని జనగణమన ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రిపురారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్ఎస్ఎస్ సభ్యులతో కలిసి జనగణమన ఉత్సవ సమితి త్రిపురారం కమిటీ ఆధ్వర్యంలో నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మండలంలోని కొణతాలపల్లి గ్రామానికి చెందిన కార్గిల్ యుద్ధవీరుడు మిట్టపల్లి శ్రీనివాస్‌రెడ్డి తల్లిదండ్రులకు శాలువా కప్పి సన్మానించారు.